క్లుప్తంగా

చంద్రప్రభ వాహనం అందజేత



చంద్రప్రభ వాహనాన్ని అందజేస్తున్న దాతలు

ఏర్పేడు: వికృతమాల సంతాన సంపద వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం చంద్రప్రభ వాహనాన్ని దాత అందజేశారు. వికృతమాల బాపూజీ విద్యా సంస్థల అధినేత బాలాజీనాయుడు గతంలో ఆలయానికి చంద్రప్రభ వాహనాన్ని అందజేస్తానని మొక్కుకున్నారు. శనివారం ఆయన కుటుంబసభ్యుల ద్వారా ఆలయ ధర్మకర్త పి.హరిప్రసాద్‌కు అందజేసి మొక్కులు తీర్చుకున్నారు.

పోలీస్ అమరవీరులకు నివాళి

నాగలాపురం: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నాగలాపురం పోలీసులు శనివారం టవర్ క్లాక్ కూడలి వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం పోలీసులు అమరవీరులను స్మరించుకుని జోహార్లు తెలుపుతూ నినాదాలు చేశారు. అమరవీరుల సేవలను పలువురు కొనియాడారు. ఏఎస్ఐ రవి, హెడ్ కానిస్టేబుల్ హనీఫ్ పాల్గొన్నారు.

తొండుకుల్లిలో రైతుపై దాడి

సత్యవేడు: సిమెంట్ కంపెనీ నుంచి వెలువడే దుమ్ము పంటలపై పడి రైతులు సాగుచేస్తున్న పంటలు నాశనం అవుతున్నాయని ప్రశ్నించిన రైతుపై కంపెనీలో పనిచేస్తున్న కొందరు దాడికి దిగడంతో వివాదం నెలకొంది. గ్రామ పరిధిలోని సిమెంటు ఫ్యాక్టరీ సమీపంలో రైతులు పంటసాగు చేస్తున్నారు. శనివారం కంపెనీ నుంచి వెలువడే దుమ్ము అధికమై పంట పొలాలు నాశనం అవుతున్నాయని గ్రామ రైతు మునికృష్ణయ్య కంపెనీలో పనిచేస్తున్న వారిని నిలదీయడంతో వారు రైతుపై దాడిచేశారు. గాయపడిన ఆయన కొందరు రైతులను తీసుకొచ్చి ప్రశ్నించారు. ఇరువర్గాలు దాడికి పాల్పడారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇరువర్గాలు ఫిర్యాదు చేసుకున్నట్లు సమాచారం.

ముత్యాలమ్మకు కలంకారీ చిత్రపటం



కలంకారీ చిత్రపటాన్ని అందజేస్తున్న దాత

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసిన ముత్యాలమ్మ ఆలయానికి పట్టణానికి చెందిన శ్రీకృష్ణ కలంకారీ అధినేత పి.రమేష్, దుర్గాదేవి కలంకారీ చిత్రపటాన్ని అందజేశారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలిపి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. మునిరెడ్డి, కంఠా ఉదయ్ కుమార్, చింతామణి యానాది, బాలిశెట్టి నరసింహులు, బాలాగౌడ్, ఆలయ అర్చకులు పరమేశ్వర పాల్గొన్నారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సాదర స్వాగతం



రేణిగుంట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది. జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట చేరుకున్న గవర్నర్‌కు విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ కులశేఖర్, ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు భాస్కర్‌నాయుడు, శ్రీనివాసులు, రేణిగుంట తహసీల్దార్ ఉదయసంతోష్, డీఎస్పీ భవ్య కిషోర్, ఎయిర్‌పోర్ట్ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి, స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో తిరుమలకు బయలుదేరి వెళ్లారు. 22వ తేదీ ఉదయం తిరుమలేశుని దర్శించుకుని మధ్యాహ్నం 12 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుంచి బెంగళూరుకు వెళ్లనున్నారు.

ఆరోగ్య సురక్ష.. ప్రజలకు శ్రీరామరక్ష



కారిపాకం: కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం



రాయవేడులో..

● ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వరదయ్యపాళెం: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్షగా నిలుస్తోందని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం మండలంలోని కారిపాకం హైస్కూల్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. వైద్యాధికారులు లావణ్య (గైనకాలజిస్ట్), నరేంద్ర (జనరల్ సర్జన్), నారాయణస్వామి (ఐ స్పెషలిస్ట్), ఉదయ్ కుమార్, చైత్ర, శివపదీపాలచే 507 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే 121 మందికి కంటి పరీక్షలు చేసి 27 మందికి ఉచితంగా ఎమ్మెల్యే చేతులమీదుగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శమని అన్నారు. ఎంపీడీఓ సుబ్రమణ్యం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ



అంజిమేడు: సర్వే చేస్తున్న సీహెచ్‌డీ సౌజన్య

వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, ఎంపీటీసీ మధుసూదనరావు, సర్పంచ్ ఆనందబాబు, జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పాల సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

ఏర్పేడు: మండలంలోని అంజిమేడు ఎస్సీ కాలనీలో శనివారం జగనన్న ఆరోగ్యసురక్షలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. సీహెచ్‌ఓలు శివరాజు, సౌజన్య, సర్పంచ్ తాతేశ్వర మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్ సుబ్బరాయుడు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష

కేవీబీపురం: మండలంలో నెల రోజులుగా సాగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాయపేడు గ్రామంలో విజయవంతంగా శనివారం నాటికి పూర్తయింది. శనివారం మండల వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య అధ్యక్షతన రాయపేడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 800మందికి వైద్యసేవలు అందించి 9మందిని ఆరోగ్యశ్రీ ద్వారా పలు ఆస్పత్రులకు రెఫర్ చేశారు. గవర్ల కృష్ణయ్య మాట్లాడుతూ జగనన్న సురక్ష విజయవంతానికి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి అందించారని ఆయన తెలిపారు. సేవలు అందుకున్న వారికి ఆరోగ్య సురక్ష పత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ విధివిధానాలపై అవగాహన కల్పించారు. వైఎస్ ఎంపీపీ శ్రీనివాసయాదవ్, నేతలు నందకుమార్, లాలు బాబుయాదవ్, ఎంపీటీసీ అయ్యప్పరెడ్డి, మూర్తి సుబ్బన్న, జగదీష్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బుజ్జి మాధవిరెడ్డి పాల్గొన్నారు.

అర్బన్ మార్టు ప్రారంభం



ఆహా క్యాంటీన్



అర్బన్ మార్ట్‌లో పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘ మెప్మా, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పొన్నాలమ్మ ఆలయ సమీపంలో అర్బన్‌మార్ట్, ఆహా క్యాంటీన్‌ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్రారెడ్డి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పట్టణ స్వయం సంఘ మహిళలకు సుస్థిర జీవనోపాదులు కల్పించి ఆర్థిక సాధికారత సాధించే దిశగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మధురెడ్డి, మెప్మా సీఎంఎం ప్రసాద్ పాల్గొన్నారు.

దుర్గా మల్లీశ్వరస్వామికి సారె సమర్పణ



సారె తీసుకెళుతున్న అంజూరు, ఈఓ సాగర్‌బాబు

శ్రీకాళహస్తి: విజయవాడలో వెలసిన దుర్గా మల్లేశ్వరస్వామికి శ్రీకాళహస్తి ముక్కంటి ఆలయం తరఫున సారెను సమర్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అలంకార మండపంలో సారెకు పూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడకు బయలుదేరారు. అక్కడ ఈఓ రామారావు వారికి స్వాగతం పలికారు. ఆలయ వేదపండితులు సారెను స్వీకరించారు. ముక్కంటి ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో కర్ణాటక ఐఏఎస్ అధికారి

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం కర్ణాటక ఐఏఎస్ అధికారి రామచంద్ర కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

దుర్గాదేవి నమోస్తుతే!



రక్తబీజాక్షరిగా.., శివలింగ అలంకరణలో.., లలితాదేవిగా..
సరస్వతీదేవిగా.. మీనాక్షిగా.., సరస్వతీదేవిగా..

శ్రీకాళహస్తి: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవరోజు శనివారం వివిధరూపాల్లో ఆయా ఆలయాల్లో కొలువైన అమ్మవార్లు భక్తులకు కటాక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞానప్రసూనాంబ అమ్మవారి ఉత్సవమూర్తి రక్తబీజాక్షరి, బంగారు వర్ణ అలంకారంలో అలంకరించారు. ఆలయంలోని బొమ్మలకొలువులో ఉత్సవమూర్తి అమ్మవారు శాకాంభరిగా దర్శనమిచ్చారు. బజారువీధిలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీమీనాక్షి జేశ్వరిగా లలితాదేవిగా అలంకారంలో, ఏడుగంగమ్మ ఆలయంలో కాళరాత్రిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

నాగలాపురంలో..

నాగలాపురం: స్థానిక టీటీడీ అనుబంధ ఆలయం శ్రీ వేదవల్లి సమేత శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం వేదవల్లి ఐశ్వర్యలక్ష్మి అలంకరణలో భక్తులను కటాక్షించారు.

పల్లికొండేశ్వర ఆలయంలో..

నాగలాపురం: సర్వమంగళ సమేత పల్లికొండేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు దుర్గా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

సత్యవేడులో..

సత్యవేడు: స్థానిక సర్వమంగళాదేవి లలితాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఏర్పేడు: మర్రిమంబంలోని రాజరాజేశ్వరీదేవి సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

నారాయణవనంలో..

నారాయణవనం: సముదాయంలోని టీటీడీ అనుబంధ అవనాక్షమ్మ ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. కైలాసనాథకోనలోని కామాక్షి సమేత కైలాసనాథస్వామి ఆలయంలో అమ్మవారు మహాచండిగా దర్శనమిచ్చారు.

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం

● హాజరైన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వరదయ్యపాళెం: పెద్ద పాండూరులో వెలసిన కోదండ రామాలయంలో శనివారం స్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం టీటీడీ భజన మందిరంలో స్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరయ్యారు. ఆయనకు ఆలయ ధర్మకర్త వరదారెడ్డి సత్కరించారు.

హత్యకు గురైన వ్యక్తి త్రివిక్రమన్‌గా గుర్తింపు

పిచ్చాటూరు: పాల్లే కాంప్లెక్స్ వద్ద ఈ నెల 17న హత్యకు గురైన తమిళనాడులోని రెడ్‌హిల్స్‌కు చెందిన త్రివిక్రమన్ అలియాస్ అజ్జ(25)గా పోలీసులు గుర్తించారు. పట్రికలల్లోలాడా తమ బిడ్డ హత్యకు గురైనట్టు గ్రహించిన త్రివిక్రమన్ తండ్రి రవి పిచ్చాటూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని వివరాలు వెల్లడించారు. ఈ మేరకు సత్యవేడు ప్రభుత్వాస్పత్రి మార్చురీలో భద్రపరిచిన త్రివిక్రమన్ భౌతికకాయాన్ని మృతుని తండ్రి రవికి పోలీసులు అప్పగించారు.

ఎన్‌కౌంటర్ కేసులో లింకులు

త్రివిక్రమన్‌కు చెన్నైలో ఎర్రచందనం స్మగ్లర్లతో లింకులు ఉన్నట్టు తెలిసింది. గత ఆగస్టు 17న చెన్నైలోని పాడినెల్లాల్‌లో ఏఐఏడీఎంకే నేత, ఎర్రచందనం స్మగ్లర్ పార్తిబన్ హత్యకు గురయ్యారు. హత్యతో సంబంధమున్న ముత్తుశరవణన్, సండే సతీష్‌లను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. త్రివిక్రమన్‌కు ఈ ఎన్‌కౌంటర్ ఘటనలో లింకులు ఉన్నట్టు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సత్యవేడు: శ్రీసిటీలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ వార్షిక ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు, శ్రీమద్భాగవత పారాయణం ప్రతిధ్వనులతో ఆలయపరిసరాల్లో భక్తి పారవశ్యం నెలకొంది. పరిశ్రమల ఉద్యోగులు, బ్రిటిష్ ఐటీ, క్రియా యూనివర్సిటీ విద్యార్థులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి పూజల్లో పాల్గొన్నారు. శనివారం సాయంత్రం వేద పండితుల సంకల్పం, కలశపూజ, పుణ్యాహవచనం, వేదపారాయణం కార్యక్రమాలతో వార్షిక ఉత్సవాలు మొదలయ్యాయి. అంతకుముందు తెల్లవారుజామున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి విష్ణుసహస్రనామ పఠనం, గణపతి, నవగ్రహ, సుదర్శన హోమం నిర్వహించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రసన్నారెడ్డి హోమం నిర్వహించారు. స్థానిక భాగవత భక్త సమాజం సమ్యులు భక్తి శ్రద్ధలతో శ్లోకాలుపఠిస్తూ శ్రీమద్భాగవత పారాయణం చేశారు.



రవీంద్ర సన్నారెడ్డితో భాగవత భక్త సమాజ బృందం

నిరుద్యోగులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ

రేణిగుంట: అమరరాజ సంస్థ సహకారంతో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూతలపట్టు మండలం పేటమిట్టలో నిర్వహిస్తున్న అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు సెంటర్ ప్రతినిధి వి.కళ్యాణ్ శనివారం తెలిపారు. 38వ బ్యాచ్‌కు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న శిక్షణ తరగతులలో నూతన బ్యాచ్ ఈనెల 26వ తేదీ నుంచి అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. టెన్త్, ఇంటర్ పాస్, ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మొదటి మూడు నెలలు రూ.7,500, తర్వాత 21నెలలపాటు రూ.11,453 నుంచి రూ.11,853 వరకు ఉపకార వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 9000024919, 9100477371 నంబర్లను సంప్రదించాలని కోరారు.

'గడప గడప'తో సమస్యలు పరిష్కారం



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో చాలా వరకు ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక 9వ వార్డు యానాది సెంటర్, పీవీరోడ్, హరిజనవాడ, ఫైర్ స్టేషన్, బ్రాహ్మణవీధి, గాండ్ల వీధి, సీతాలమ్మగుడి వీధిలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. స్థానిక ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా చాలా సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. గత ప్రభుత్వాలు ఏవీ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టలేదని తెలిపారు. సంక్షేమ పాలన మనే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నేతలు జనార్ధన్‌రావు పవార్, పగడాలరాజు, ముత్యాల పార్థసారథి, వయ్యాల కృష్ణారెడ్డి, ఎస్‌కే.గఫూర్, బాబు, అల్తాఫ్, ఆలయ బోర్డుమెంబర్స్ పాలమంగళం రవి, పవన్, రామచంద్రారెడ్డి, ఆర్కాడు శేఖర్, మునిలక్ష్మి, మాధవి, ప్రమీలమ్మ, మ్యాగీశ్వారా, దసలక్ష్మి, రఘునాయుడు, చిన్నరాయుడు, వెంకటేశ్వర్లు, చక్రాల మురళీ పాల్గొన్నారు.

ముస్లిం వధువుకు మేనమామ సాంగ్యం

శ్రీకాళహస్తి: పట్టణంలోని బీపీ అగ్రహారానికి చెందిన షేక్ మహ్మద్, షేక్ రఫాత్ కుమార్తె నూరేచర్నికి వివాహం నిశ్చయమైంది. వీరిని నిరుపేద కుటుంబం. ఈ విషయాన్ని స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వధువుకు మేనమామ సాంగ్యంగా బీరువా, డబుల్‌కాట్‌ను అందజేశారు. దాంతో వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



సాంగెం అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కేంద్రమంత్రికి ఎంపీ స్వాగతం



కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌కు స్వాగతం పలుకుతున్న తిరుపతి ఎంపీ గురుమూర్తి, కలెక్టర్

రేణిగుంట: కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు శనివారం రేణిగుంట విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది. ఆయనకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన తిరుమలకు బయల్దేరి వెళ్లారు.